Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI

Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

నవంబర్ : 05 మంగళవారం సంపుటి : 28 సంచిక : 262

# ది గుంటూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభం

## - పాల్గొన్న ఎమ్మెల్యే కందుల, ఉగ్ర, మాజీ ఎమ్మెల్యే అన్నా





అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 04): మార్కాపురంలో గుంటూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ సోమవారం ప్రారంభమైంది. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మార్కాపురం పట్టణంలో దోర్నాల బస్టాండ్ సమీపంలో గల శ్రావణి హాస్పిటల్ ఎదురుగా 16వ శాఖను నూతనంగా ప్రారంభించామని తెలిపారు. మార్కాపురం పరిసర ప్రాంత ప్రజలు 500 రూపాయలు చెల్లించి సేవింగ్ అకౌంట్, 2500 రూపాయలతో కరెంట్ అకౌంటు తీసుకోవచ్చని లాకర్స్ సిస్టం కూడా ఉందని ఈ అవకాశాన్ని మార్కాపురం పరిసర ప్రాంత 2లో

# జనసేన రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ యాదవ్ కు స్వాగతం పలికిన ఇమ్మడి కాశీనాథ్



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 04): జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయానికి మొదటిసారి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ను జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా వారిరువురు పార్టీ వ్యవహారాల పై కాసేపు ముచ్చటించారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్ ను జనసేన నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులురావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, పి.ఎల్.పి యాదవ్, పి.నాగార్జున యాదవ్, బెల్లంకొండ రామకృష్ణ, ఐతా సుబ్బిశెట్టి, తిరుపతయ్య, మట్టం శ్రీను, జిల్లా బెల్లంకొండ గోపి, దుగ్గి రామిరెడ్డి, ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, బొందిలి శివ సింగ్ షఫీ, ఆదిత్య, ఆది నారాయణ, అరుణ్, పిచ్చయ్య, శివ క్రిష్ణ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడుతున్న ఫీల్డ్ ఆఫీసర్






## - డబ్బులు ఇస్తేనే బిల్లులు పెడతాం
## - ఏపీఓ బిల్లు పెట్టమని ఆదేశాలు ఇచ్చినా ప్రయోజనం శూన్యం
## - నీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకో అంటున్న ఫీల్డ్ ఆఫీసర్

అగ్ని న్యూస్,తర్లుపాడు (నవంబర్ 04): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా రైతులకు మేలు చెయ్యాలని ఉద్దేశంతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా హార్టీ కల్చర్ మొక్కలను పెంచి రైతులకు మేలు చేకూర్చాలని ప్రభుత్వాలు కృషిచేస్తుంటే మరో పక్క అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. విషయానికి వస్తే తర్లుపాడు మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో కంది సుబ్బమ్మ  కంది వెంకటేశ్వర రెడ్డి 10/1,  3.90 సెంట్ల భూమిలో సదరు రైతు మహాత్మాగాంధీ ఉపాధి పథకం ద్వారా ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి ఎస్టిమేషన్ వేయించి, 350 బత్తాయి మొక్కలను మంజూరు చేయగా రైతు తమ పొలం లో ఆగస్టు నెల లో 350 మొక్కలు నాటారు. ఈ ఏడాది ఆగష్టు 21 న జాబ్ కార్డుద్వారా ఉపాధి కూలీలకు 21వేలు డబ్బులు తమ ఖాతలకు జమ అవ్వగా, మొక్కలకు ప్లాంటేషన్, ఫిట్టింగ్, మొక్కలకు, మొక్కలు ట్రాన్స్పోర్ట్ కు వాటికి బిల్లులు పెట్టమని కలుజువ్వలపాడు ఫీల్డ్ ఆఫీసర్ పల్లపోతుల రామకృష్ణరెడ్డిని సదరు రైతు కంది వెంకటేశ్వరరెడ్డి పలు మార్లు అడుగగా పట్టించుకోవట్లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఆఫీసర్, తర్లుపాడు ఎపిఓ తమ పొలం లోని మొక్కలని సందర్శించి 350 మొక్కలు బతకటం తో ఫీల్డ్ ఆఫీసర్ కి మిగిలిన బిల్లులు పెట్టమని సిఫార్సు చేసారని రైతు తెలిపారు. అయినను ఫీల్డ్ ఆఫీసర్ పల్లపోతుల రామకృష్ణరెడ్డి బిల్లు పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని,డబ్బులు ఇస్తేనే బిల్లులు పెడతాం అని డిమాండ్ చేస్తున్నాడని రైతు తెలిపారు. ఏమి చేసుకుంటావో చేసుకో బిల్లు పెట్టను అని రైతు పై ఆగ్రహం చూపిస్తున్నాడని రైతు కంది వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఇక నైన సంబంధిత అధికారులు స్పందించి బిల్లు పడేలా చర్యలు తెసుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. 2లో

# విజయవాడ - శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్' ఏర్పాటుకు సన్నాహాలు



2లో

## ది గుంటూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభం

**మొదటి పేజి తరువాయి**

ప్రజానీకం వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### బ్యాంకు ప్రారంభోత్సవం లో మాజీ ఎమ్మెల్యే అన్నా

గుంటూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభోత్సవం లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ఛైర్మన్ శ్రీనివాస్ యాదవ్, అన్నా రాంబాబు కి పుష్పగుచ్చం అందచేసి ఘనంగా స్వాగతం పలికారు. బ్యాంకు కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నా రాంబాబు ఆకాంక్షించారు.

## విజయవాడ - శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్' ఏర్పాటుకు సన్నాహాలు

**మొదటి పేజి తరువాయి**

(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)ఏపీ లో ఈ నెల 9వ తేదీన పున్నమి ఘాట్లో విజయవాడ నుంచి శ్రీశైలం మధ్య 'సీప్లేన్' ప్రయోగానికి శ్రీకారంచుట్టనున్నారు. డీ హవిల్లాండ్ ఎయిర్ క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారు.విజయవాడ–శ్రీశైలం–విజయవాడ మధ్య సీ ప్లేన్ నడిపేందుకు అనుకూలతలపై నిర్వహించే ఈ ప్రయోగం విజయవంతమైతే రాబోయే రోజుల్లో రెగ్యులర్ సర్వీసు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 9 వ తేదీ ఈ ప్లేన్ లో విజయవాడ నుంచి శ్రీశైలం ప్రయాణం చేయనున్నారు అని అధికారికవర్గాలు తెలిపాయి.









## ఘోర రోడ్డు ప్రమాదం

### - ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

అగ్ని న్యూస్,త్రిపురాంతకం(నవంబర్ 04): త్రిపురాంతకం మండలం లో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న సంఘటనలో తీవ్ర మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మేడపి గ్రామానికి చెందిన నాగయ్య మృతి చెందాడు. గొల్లపల్లి గ్రామానికి చెందిన అరబోలు రాజు అనే 20 సంవత్సరాల యువకుడికి ముఖం పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటనతో స్థానికులు ఒక్కసారిగా నివ్వెరపోయారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులు



అగ్ని న్యూస్,మార్కాపురం(నవంబర్ 04) : పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో కార్తీక సోమవారం నాడు భక్తులు పెద్దసంఖ్యలో అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు రాఘవ శర్మ దీక్షా మంత్రం చెప్పి మాల అలంకరణ చేశారు. దీంతో అయ్యప్పల దీక్ష ప్రారంభం అయింది. మండలం రోజులు (40) దీక్ష ను నియమం తో ఆచరించిన తర్వాత ఇరుముడి కట్టుకుని శబరిమల యాత్ర వెళతారు.

## నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచ్ ప్రయాణం





(అగ్ని ప్రతినిధి,శ్రీశైలం)120 కిలోమీటర్ల దూరం, 6 గంటల ప్రయాణంలో, నాగార్జున కొండ, నందికొండ, సలేశ్వరం నల్లమల అటవీ అందాల మధ్య సాగే అద్భుత ప్రయాణం. ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు పర్యాటకశాఖ ప్రారంభించింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జున సాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టం లో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆదివారం నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ (లాంచ్ ) ప్రయాణాన్ని ప్రారంభించింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి - రైతు సంఘం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (నవంబర్ 04): ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. ఆ హామీని వెంటనే అమలు పరచి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యర్రగొండపాలెం లోని సచివాలయం 1 జూనియర్ అసిస్టెంట్ గాయిత్రి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితి మరో ప్రక్క కోస్తా తీర ప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుత రబీ సీజన్ లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మన్నే సాంబశివ రావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం





అగ్ని న్యూస్,కొమరోలు (నవంబర్ 04): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం కోసం ప్రవేశపెట్టిన నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో సర్వేపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ మానిటరింగ్ అధికారి నదన్ బాబు,ఎంపీడీవో మస్తాన్ వలి ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సచివాలయ ఉద్యోగులు వారి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి రేషన్ కార్డ్ లోని చదువుకొని ఉద్యోగాలు రాని నిరుద్యోగుల వివరాలు సేకరించడానికి ఒక యాప్ ను ప్రవేశ పెట్టడం జరిగిందని,19 నుంచి 59 సంవత్సరాల వ్యక్తుల ఆధార్ కార్డుకు లింక్ అయిన చరవానికి ఓటిపి వస్తుందని ఆ ఓటీపీ ద్వారా వారి యొక్క విద్యా అర్హతలు,వివరాలు ఆ యాప్ లో నమోదు చేస్తారని, వారి అర్హతల అనుగుణంగా పలు రకాల ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ప్రతి ఒక్కరూ సచివాలయ ఉద్యోగులకు సహకరించాలని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు జడ్.పి. హైస్కూల్ విద్యార్థుల ఎంపిక



అగ్ని న్యూస్,పెద్దారవీడు (నవంబర్ 04): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు ఎం.కనకదుర్గ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఈనెల 2వ తేదిన చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 14, అండర్ 17 బాలబాలికల విభాగంలో పాఠశాల తరఫున పాల్గొన్న జి.చరణ్య, జి.వైష్ణవి, జి.ప్రత్యూషా రెడ్డి, జి.పావని, వి.వెంకటేశ్వర్లు ఎం.విజయ కాంత్, ఎం సుభాష్ నాయుడులు అత్యంత ప్రతిభ కనపరిచటంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరు ప్రకాశం జిల్లా జట్టు తరఫున ఈ నెల 6, 7, 8 తేదిలతో పాటు ఇదే నెలలో 29, 30 తేదీలలో తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలులో జరిగే పోటీలలో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. కనకదుర్గ, ఎస్.ఎం.సి చైర్మన్ జి.శివ శంకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు పి. దామోదర రెడ్డి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో పాటు గ్రామస్థులు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



అగ్ని న్యూస్,కంభం (నవంబర్ 04): మండలం లోని చిన్న కంభం గ్రామంలో టీడీపీ యువ నాయకులు జలపాటి వెంకట లోకేష్ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ హాస్పిటల్స్ వారు ఏర్పాటు చేయబడిన ఉచిత వైద్య శిబిరాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామంలోని వృద్దులకు ఉచితంగా కంటి పరీక్షలు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వృద్దులకు కళ్ళజోడులను ఉచితంగా అందచేశారు. కంటిలో శుక్లాలు, పొరలు ఉన్న వారికీ నంద్యాల శాంతి రామ్ వైద్యాశాలలో ఉచితంగానే ఆపరేషన్ చేయబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాస రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు అలవాల ప్రసాద్, మండల నాయకులు స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన



అగ్నిన్యూస్,గిద్దలూరు(నవంబర్4): మండలంలోని అంబవరం వెల్లుపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయుట పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయధికారి మాట్లాడుతూ సంవత్సరం సంవత్సరం రైతులు ఎక్కువ గా పొగాకు పంట సాగుచేస్తున్నారని, దాని వలన రానున్న కాలంలో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు. పొగాకు సాగు చేయడం వలన గాలి, వాతావరణం కలుషితం అవ్వడం, నీరు కలుషితం, భూమి ఆరోగ్యం దెబ్బతినడం, మానవళి యొక్క ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్, గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు రావడం, జనాలు మత్తుకి బానిస అవ్వడం మొదలైన ఇబ్బందులకు గురివుతాయి అని తెలిపారు.పొగాకు పంటకు కూలీల ఖర్చులు ఎక్కువ, మార్కెట్ ధరలు మారుతుండడం వలన ఒక్కోసారి రైతులు ఇబ్బందులు పడతారని రైతులకు తెలిపారు. ఈ ఇబ్బందులను రైతులు గుర్తించి రానున్న కాలంలో రైతులు పొగాకు సాగుచేయడం తగ్గించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు శేఖర్, మొహమ్మద్ నూర్, రైతులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులు నిర్వహిస్తే సహించేది లేదు




**- అర్బన్ సిఐ సురేష్**

అగ్ని న్యూస్,గిద్దలూరు (నవంబర్ 04): బెల్టు షాపులు నిర్వహిస్తే సహించేది లేదని అర్బన్ సిఐ సురేష్ హెచ్చరించారు. మండలం లోని పొదలగుంట పల్లి గ్రామంలో అక్రమంగా బెల్టు షాపు నిర్వహిస్తూ మద్యం అమ్ముతున్న చేరెడ్డి రమణారెడ్డి ని అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 37 (180 మీ. లీ) మద్యం బాటిల్ లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు సి ఐ తెలిపారు. బెల్టు షాపులు నిర్వహించే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని హెచ్చరించారు.

# వి ఏ ఏ ల జిల్లా సంఘం ఏకగ్రీవ ఎన్నిక



అగ్ని న్యూస్,పొదిలి (నవంబర్ 04): అగ్రికల్చర్ డిప్లమో గ్రామ వ్యవసాయ సహాయకుల జిల్లా సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం పొదిలి వీరిశెట్టి జూనియర్ మహిళా కాలేజీ నందు ఏర్పాటు చేయడం జరిగింది.కమిటీ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటసుబ్బయ్య (కనిగిరి),గౌరవ జిల్లా అధ్యక్షులు జక్కి గణేష్ సాగర్(మార్కాపురం),ఉపాధ్యక్షులుగా యం.గౌస్ లాజర్ (సంతమాగులూరు ), షేక్. మస్తాన్(వై. పాలెం), సుమంత్(రాచర్ల), జి. రమేష్ బాబు(చీమకుర్తి),ప్రధాన కార్యదర్శి సి హెచ్ వెంకటేష్ (చీమకుర్తి ), ట్రెజరరీ కే సుభాషిణి (ఒంగోలు), జాయింట్ సెక్రెటరీ రాణా ప్రతాప్ నాయక్ (గిద్దలూరు), బి. నవ్యభారతి(మార్కాపురం),మృధులత, షేక్.అజారుద్దీన్ (వెలిగండ్ల),ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.వినోద్ కుమార్ (చీరాల),పబ్లిసిటీ సెక్రటరీ షేక్ అబీద్,మహిళా సెక్రటరీ వాణి రెడ్డి, ఈ సిమెంబెర్స్ జి వి సుబ్బారావు(కనిగిరి ), పూసల సుధాకర్ (దర్శి) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# 117 జీవో ను రద్దు చేసి ప్రాధమిక పాఠశాలలకు పూర్వ వైభవం తేవాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (నవంబర్ 04):117 జీవో ను రద్దు చేసి ప్రాధమిక పాఠశాలలకు పూర్వ వైభవం తేవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల డిమాండ్ చేశారు. మార్కాపురం డివిజన్ పరిధిలో మార్కాపురం, పెద్దారవీడు మండలాల్లో ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన జోనల్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాప్ ల భారం తగ్గించి ఉపాధ్యాయులను బోధన కు అంకితం చేసి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్థన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, జిల్లా బాధ్యులు కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం డివిజన్ పరిధిలోని పలువురు ఉపాధ్యాయులు, సంఘం పట్ల ఆకర్షితులై సభ్యత్వం తీసుకున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 74 ఫిర్యాదులు

- ఎస్పీ దామోదర్

అగ్ని న్యూస్, ఒంగోలు( నవంబర్ 04): ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు వారి యొక్క వ్రాతపూర్వక అర్జీలను ఉన్నత పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి, ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్స్, ఇతర విషయాలపై 74 పిర్యాదులు అందాయి అని ఎస్పీ తెలిపారు.

## ఫిర్యాదు ల్లో కొన్ని....

జాబ్ కోసం ఆన్లైన్లో సెర్చ్ చేస్తుండగా ఒక వ్యక్తి పరిచయం అయి ఎయిర్ పోర్ట్ లో తనకు హెల్పర్ గా జాబ్ ఇప్పిస్తామని చెప్పి తన వద్ద నుండి 35 వేల రూపాయలు ఫోన్ పే చేయించుకొని, ఆ తర్వాత ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, ఇంకా పదివేల రూపాయలు పంపించు సమాధానం చెపుతానని మెసేజ్ పంపినట్లు, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తాళ్లూరు మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దిశా ఇన్స్పెక్టర్ సుధాకర్, డీటీసీ ఇన్స్పెక్టర్ సమీముల్లా, ఎస్సీ ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, రజియా సుల్తానా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణ లో మార్కండేశ్వర స్వామి



అగ్ని న్యూస్, మార్కాపురం (నవంబర్ 04):శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస మొదటి సోమవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణ మార్కండేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. తొలి కార్తీక సోమవారం కావడంతో భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. అర్చకులు ఆంజనేయ శర్మ,తేజ శర్మ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి కార్యక్రమాలు పర్యవేక్షించారు.




# అవసరమైతే హోంమంత్రిని అవుతా!



**- పోలీసులకు ఎన్నిసార్లు చెప్పాలి..?**
**ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు.**
**- డిప్యూటీ సీఎం పవన్ సంచలన వ్యాఖ్యలు**

(అగ్ని ప్రతినిధి,కాకినాడ)
అవసరమైతే హోంమంత్రిని అవుతా.. ఇంకా ఎన్నాళ్ళు ఈ దుర్మార్గాలు అంటూ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం పనిచేయలేదని.. అందుకే ఆ పరిణామాలను ఇప్పుడు చూస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సీఎంను చంపేస్తానని బెదిరించినవ్యక్తిని పోలీసులు ఎందుకు వదిలేస్తున్నారని ప్రశ్నించారు. ఇళ్ల లోకి వెళ్లి మహిళపై అత్యాచారం చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు జడ్పీ హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. క్రిమినల్స్ కు కులం, మతం ఉండవు. గత ఐదేళ్లలో 30 వేల మంది ఆడపిల్లలు అదృశ్యమైతే అప్పటి సీఎం మాట్లాడలేదు. అప్పులు ఎలా వారసత్వంగా వచ్చాయో.. గత ప్రభుత్వ తప్పిదాలు అలానే వచ్చాయి. అప్పుడు చేసిన నేరాలు, అలసత్వం కూడా ఇప్పటికీ కొనసాగుతోంది అని పవన్ కళ్యాణ్ దుయ్యబట్టారు. శాంతి భద్రతలు బలంగా అమలు చేయాలని పదేపదే చెప్పాను, శాంతిభద్రతల పరిరక్షణ అనే అలవాటు అధికారులకు తప్పిందని మండిపడ్డారు.గత ప్రభుత్వం లో పోలీసులు, అధికారులు నియంత్రణ లేకుండా వ్యవహరించారు. ఇవాళ ధర్మబద్ధంగా చేయాలని ప్రాధేయపడ్డాడు తున్నా మీనమేషాలు లెక్కిస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పోలీసు అధికారులు ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఒకర్ని అరెస్ట్ చేయాలంటే కులం సమస్య వస్తుందట. మూడేళ్ల ఆడబిడ్డ ను అత్యాచారం చేసి చంపేస్తే కులాన్ని వెనకేసుకొస్తారా అని ప్రశ్నించారు.

## విషయాన్ని తెగేదాకా లాగొద్దు..

పోలీసు అధికారులు చదువుకుంది ఐపీఎస్ కాదా? భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) మీకేం చెబుతోంది. క్రిమినల్ను వెనకేసుకు రావాలని శిక్షాస్మృతి చెబుతోందా? విషయాన్ని తెగేదాకా లాగొద్దు. ఈ ప్రభుత్వానికి సహనం ఎంత ఉందో తెగింపు కూడా అంతే ఉంది. అధికారం లో ఉన్నాం కాబట్టి సంయమనం పాటిస్తున్నాం. ప్రజల ఆవేదనను ఇలా డీజీపీ, ఇంటెలిజెన్స్ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నా. శాంతిభద్రతల పరిరక్షణ కీలకమైందని ఎస్పీలు, కలెక్టర్లకు కూడా చెబుతున్నా అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ క్లారిటీ ఇచ్చారు. ఉన్నతాధికారులు పదేపదే మాతో చెప్పించుకోవద్దని, తప్పులు చేసిన వారిని నా బంధువు, నా రక్తమని ఎవరైనా చెబితే మడతపెట్టి కొట్టండి, నేను ఎవరినీ వెనకేసుకుని రావడం లేదు అని అన్నారు.హోంమంత్రిగా అనితకు కూడా చెబుతున్నా.. మంత్రిగా మీరు బాధ్యత వహించండి.నేను హోంశాఖ తీసుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయి. మమ్మల్ని విమర్శించే నాయకులందరికీ నేను ఈ రోజు చెబుతున్నా. ఇలాగే ఏమీ చేయకుండా నిశ్చలంగా ఉండండి. హోం బాధ్యతలు కూడా తీసుకోవాల్సి వస్తుంది.. గుర్తుపెట్టుకోండి.ఈ మాత్రం ధైర్యం లేనప్పుడు పోలీసులు ఉండటం ఎందుకు? రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు అందరూ ఉన్నారు దేనికి? నాయకులు ఉన్నది ఓట్లు అడగడానికేనా? బాధ్యతలు నిర్వర్తించడానికి కాదా? నేను అడగలేక కాదు.. హోంశాఖ తీసుకోలేక కాదు.. నేను హోంశాఖ తీసుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయి. యూపీలో యోగి ఆదిత్యనాథ్ చేసినట్లు క్రిమినల్స్ ను ఏరి పారేయాలి అని అన్నారు.

## ఒకరిద్దరు ఇబ్బంది పెట్టినా కూటమిని చెడగొట్టలేరు..

డీజీపీ సార్.. మేము బయటకు వస్తే ప్రజలు మమ్మల్ని తిడుతున్నారు. ఆడబిడ్డల మానప్రాణాల రక్షణకు బాధ్యత తీసుకోవాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం. గత ప్రభుత్వంలో మాదిరిగా పోలీసు శాఖ ఉండకూడదని చెప్పాం అని పవన్ కళ్యాణ్ అన్నారు.

## పిఠాపురం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని పవన్ కళ్యాణ్ అన్నారు. సైన్స్ ల్యాబ్ను ప్రారంభించిన అనంతరం పదో తరగతి విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. దివ్యాంగులకు బ్యాటరీ సైకిళ్లు, ఇతర ఉపకరణాలు పంపిణీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు చేపడతామన్నారు. పిఠాపురాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని.. అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ తయారవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రం లోనే అత్యంత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా చేస్తానని చెప్పారు. ప్రధాన రహదారుల తో గ్రామీణ రహదారుల అనుసంధానం చేస్తామన్నారు. రోడ్లపై చెత్త కనిపించకూడదన్నారు. పాఠశాల పిల్లలకు మైదానాలు బాగుండాలని, తాగేందుకు పరిశుభ్రమైన నీరు ఉండాలని పవన్ కళ్యాణ్ అన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org

# తక్కువ పెట్టుబడి.
# ఎక్కువ భూమి..
# అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

V GROW DEVELOPERS

## సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

కంపెనీ డైరెక్టర్స్

మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)